జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | బుధవారం 27 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 113 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528



# ఆగ్రహించిన రైతన్నలు

లారీలు రావు.. వడ్లు తరలించరు..


ఎల్లారెడ్డి మండలం హాజీపూర్‌లో ధర్నా

రోడ్డుపై ధాన్యం పోసి నిప్పుపెట్టిన అన్నదాతలు

తమకు న్యాయం చేయకపోతే పురుగుల మందు తాగి చచ్చిపోతామని ఆవేదన

**ఎల్లారెడ్డి :** కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి రోజులు గడుస్తున్నా కాంటా చేయడంలేదని, వడ్లను తీసుకెళ్లడానికి లారీలు రావడంలేదని ఆగ్రహించిన రైతులు ఆందోళన చేపట్టారు. మండల పరిధిలోని హాజీపూర్ సడాక్ తండా రైతులు మంగళవారం ఎల్లారెడ్డి -- కామారెడ్డి ప్రధాన రహదారిపై ధాన్యం పోసి నిప్పు పెట్టి, రోడ్డుపై ధాన్యం సంచులు పెట్టుకొని ధర్నా చేపట్టారు. లక్ష్మాపూర్ సెంటర్ పరిధిలోని హాజీపూర్ సడాక్ తండాలో సబ్ సెంటర్ కింద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి కనీసం రోజుకు రెండు లారీలు అవసరం కాగా, ఐదు రోజులుగా ఒక్క లారీ కూడా రాకపోవడతో తూకం వేసిన సంచులు అలాగే ఉన్నాయి. మంగళవారం నుంచి తూకం కూడా నిలిచిపోయింది. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో హాజీపూర్, హాజీపూర్ సడాక్‌తండా, జిత్యా తండాకు చెందిన రైతులందరూ ఎల్లారెడ్డి -- కామారెడ్డి ప్రధాన రహదారిపై ధాన్యాన్ని పోసి నిప్పు పెట్టారు. ధాన్యం సంచులను రోడ్డుపై పెట్టుకొని ధర్నాకు దిగారు. లారీలు రాకపోవడంతో తరలించేందుకు రెండు వేల బస్తాల ధాన్యం నిలిచిపోయిందన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని లారీల్లో ఆలస్యంగా పంపించడంతో వడ్ల బరువు తగ్గి నష్టపోతున్నామని పేర్కొన్నారు. డ్రైవర్లు లారీల్లో నింపిన ప్రతి సంచికి 5 రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు నూకలు వస్తున్నాయనే సాకుతో లోడ్‌కు 10 నుంచి 20 సంచుల వరకు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. రైతులను అన్నివిధాలుగా దగా చేస్తున్నారని వాపోయారు. సమాచారం అందుకున్న ఎస్సై, తహసీల్దార్ హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి రైతులను సముదాయించడంతో వారు తాత్కాలికంగా ధర్నా విరమించారు. రోజుకు మూడు లారీలను పంపిస్తానని, అవి వచ్చేదాకా రోజూ తాను ఇక్కడే కూర్చుంటానని తహసీల్దార్ మాట ఇచ్చారు. ఒకవేళ మాటను నిలబెట్టుకోకపోతే మళ్లీ ధర్నా చేపడుతామని రైతులు హెచ్చరించారు. తమకు న్యాయం జరిగేవరకూ విడిచిపెట్టేది లేదని, ఇంతచేసినా న్యాయం జరుగకపోతే పురుగుల మందు తాగి మూకుమ్మడిగా చచ్చిపోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# బక్రీద్ నేపథ్యంలో జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు



ఎస్పీ యం.రాజేష్ చంద్ర వీడియో కాన్ఫరెన్స్

పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

జిల్లా పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం

ఈద్గాలు, మసీదులు, సున్నిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు

## చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులపై

# ఆకస్మిక తనిఖీ



పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

కూలీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : అధికారులు

ఏపీఓ అన్నపూర్ణ -- ఎంపీడీవో హెప్సీబా రాణి

ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన డీఈ సుభాష్, ఏఈ రాము

సర్పంచ్ భీమయల లక్ష్మీరాజు ఆధ్వర్యంలో పర్యటన

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులపై ఆకస్మిక తనిఖీ

పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి
కూలీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : అధికారులు
ఏపీఓ అన్నపూర్ణ -- ఎంపీడీవో హెప్సీబా రాణి
ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన డీఈ సుభాష్, ఏఈ రాము
సర్పంచ్ భీమయల లక్ష్మీరాజు ఆధ్వర్యంలో పర్యటన





**కామారెడ్డి రూరల్, మే 26 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను ఏపీఓ అన్నపూర్ణ, ఎంపీడీవో హెప్సీబా రాణి స్వయంగా పరిశీలించి పనుల పురోగతి, కూలీల హాజరు, మస్టర్ రోల్స్ నిర్వహణ, పనుల నాణ్యత, ప్రభుత్వ నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్రంగా తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు గ్రామీణ కూలీలకు జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. పనులు నాణ్యతతో పాటు పారదర్శకంగా నిర్వహించాలని, కూలీల హాజరు నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత సిబ్బందికి సూచించారు. కూలీలకు అందుతున్న వేతనాలపై ఆరా తీసిన అధికారులు, వేతనాలు సమయానికి వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న మట్టి పనులు, చెరువు పరిసరాల అభివృద్ధి, కాలువల శుభ్రత, ఇతర గ్రామాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన అధికారులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ఉండాలని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల రూపురేఖలు మారాలని ఆకాంక్షించారు.


అధికారులు ఉపాధి కూలీలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.


అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను డీఈ సుభాష్, ఏఈ రాము పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలను సకాలంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయల లక్ష్మీరాజు, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, గ్రామ సెక్రటరీ రాజేందర్, నాలుగో వార్డు సభ్యుడు గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో అధికారులు స్వయంగా పర్యటించి పనులను పరిశీలించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# గంజాయి అనుమానిత ప్రాంతాల్లోపోలీసుల విస్తృత తనిఖీలు..

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..
గంజాయి సేవించిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవు..
ఎస్సై కె.క్రాంతి కిరణ్





**కేసముద్రం, మే26 (ప్రజాజ్యోతి):** గంజాయి అనుమానిత ప్రాంతాల్లో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు కేసముద్రం పోలీసులు యువతను మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ ఈ మేరకు ఎస్సై లు కె.క్రాంతి కిరణ్, నరేష్ ల ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ “మ్యాక్స్”, డాగ్ హ్యాండ్లర్ శివరాజ్, పోలీస్ సిబ్బంది కలిసి గ్రామ శివారు ప్రాంతాలు, చెట్ల పొదలు, నిర్మానుష్య ప్రదేశాలు, రైల్వే ట్రాక్ పరిసరాలు, యువత గుమికూడే ప్రాంతాలు మరియు గంజాయి సేవిస్తున్నట్లు అనుమానిత ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ “గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి. క్షణిక ఆనందం కోసం భవిష్యత్తును పాడుచేసుకోవద్దని,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘాఉంచాలని,యువత చదువు, ఉద్యోగం, క్రీడలు మరియు మంచి లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే ఈ నెంబర్ కు 8712656999 సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి”అని తెలిపారు. కేసముద్రం పరిధిలో మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, గంజాయి సేవిస్తూ లేదా విక్రయిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి కుటుంబ సభ్యుల ఆశలను నిలబెట్టాలని సూచించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, గ్రామాల్లోఅనుమానాస్పద వ్యక్తులులేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డాగ్ “మ్యాక్స్”, డాగ్ హ్యాండ్లర్ శివరాజ్ , కేసముద్రం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి

ఐదుగురు అరెస్ట్.. రూ.48,100 నగదు స్వాధీనం
నాలుగు బైక్‌లు, మొబైల్ ఫోన్లు సీజ్



**గాంధారి, మే 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పోతంగల్ అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు మెరుపుదాడి నిర్వహించి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.48,100 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. పోతంగల్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు గాంధారి పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ మహేందర్ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి నగదు, మొబైల్ ఫోన్లు, బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మాట్లాడుతూ జూదం కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీసే ప్రమాదకరమైన వ్యసనమని హెచ్చరించారు. యువత ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఫామ్‌హౌస్‌లు, తోటలు, నిర్మానుష్య ప్రాంతాల్లో నిర్వహించే పేకాట శిబిరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎక్కడైనా జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా ‘డయల్--100’కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం

విద్యార్థులను అభినందించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త
ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త
జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దెల శ్రీనివాస్





**కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో లక్ష్మీదేవి గార్డెన్స్ లో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో 550 కి పైగా మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థుల కోసం నిర్వహించిన ఉత్తమ వైశ్య విద్యార్థుల అభినందన సభ కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మీయ అతిథి ఉప్పల శ్రీనివాస్ గుప్త,తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త,జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి డాక్టర్ దుద్దెల శ్రీనివాస్ గుప్త లు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆ లక్ష్యాలను సాధించుకోవడం కోసం నిరంతరం కృషి చేయాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు,ప్రస్తుత పోటీ పరిస్థితుల్లో ప్రతి మార్కు కూడా విలువైన దానిని అన్నారు.బట్టి పద్ధతిలో కాకుండా ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుంటేనే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని అన్నారు. మార్కులతో పాటుగా ఆధ్యాత్మిక భావన,సామాజిక సేవలో భాగస్వాములు అయినప్పుడే అని జీవితం సంతోషదాయకంగా ఉంటుందనే విషయాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియజెప్పాలని అన్నారు.

ఐవిఎఫ్ ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 56 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,యువజన విభాగం రాష్ట్ర నాయకులు నరేశ్,నవీన్,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకటేష్,మహిళా విభాగం అధ్యక్షురాలు బుక్క రజని,ప్రధాన కార్యదర్శి చిలువేరి మారుతి, కోశాధికారి గజవాడ రవి అన్నపూర్ణ,ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్, ఎర్రం విజయ్ కుమార్,యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్ సలహాదారులు శనిశెట్టి శ్రీనివాస్,మందుల రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.

లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# రైలు కిందపడి 19 గొర్రెల మృతి

బాధిత రైతుకు లక్షన్నర ఆస్తి నష్టం
ప్రభుత్వ సహాయం కోరిన గ్రామస్తులు



**కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ 1వ వార్డులో విషాద ఘటన చోటుచేసుకుంది. రైలు కిందపడి 19 గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కుర్మ ఆరెల్లి లక్ష్మి తన గొర్రెల మందను మంగళవారం ఉదయం మేతకు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గ్రామంలోని కల్లు దుకాణం సమీపానికి వెళ్లగానే రైలు పెద్ద శబ్దంతో హారన్ కొట్టింది. దీంతో భయాందోళనకు గురైన గొర్రెలు ఒక్కసారిగా పరిగెత్తి హడావుడిగా వెళ్లి రైలు పట్టాలపైకి చేరాయి. ఈ క్రమంలో 19 గొర్రెలు రైలు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనలో బాధిత రైతుకు సుమారు లక్షన్నర రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రభుత్వం స్పందించి బాధిత రైతుకు తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# లోలం గ్రామ భూ వివాదం పై అధికారుల జోక్యం



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 26** ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం గ్రామంలో సర్వే నంబర్లు 208.209.230. సంబంధించిన భూమి వివాదం ఇరువర్గాల మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఇటీవల చోటు చేసుకున్న ఘర్షణపై రెవెన్యూ అధికారులు స్పందించారు. ఆర్డీవో రాజేంద్రకుమార్ ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గల ప్రజలతో మాట్లాడారు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచిస్తూ ఎవరు గొడవలకు దిగవద్దని హెచ్చరించారు ఇరువర్గాల అభిప్రాయాలు తెలుసుకొని అనంతరం మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం. అని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈరోజు మంగళవారం ఉదయం 10 గంటల కు ఆర్డిఓ రాజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో బాలయ్య సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సందీప్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను పిలిచి భూమి విషయంలో తుది నిర్ణయం వచ్చేవరకు ఎవరు ఆ స్థలం. శాంతి భద్రతల ఇరువర్గాల గ్రామ ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# లోలం గ్రామ భూ వివాదం పై అధికారుల జోక్యం



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 26** ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం గ్రామంలో సర్వే నంబర్లు 208.209.230. సంబంధించిన భూమి వివాదం ఇరువర్గాల మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఇటీవల చోటు చేసుకున్న ఘర్షణపై రెవెన్యూ అధికారులు స్పందించారు. ఆర్డీవో రాజేంద్రకుమార్ ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గల ప్రజలతో మాట్లాడారు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచిస్తూ ఎవరు గొడవలకు దిగవద్దని హెచ్చరించారు ఇరువర్గాల అభిప్రాయాలు తెలుసుకొని అనంతరం మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం. అని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈరోజు మంగళవారం ఉదయం 10 గంటల కు ఆర్డిఓ రాజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో బాలయ్య సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సందీప్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను పిలిచి భూమి విషయంలో తుది నిర్ణయం వచ్చేవరకు ఎవరు ఆ స్థలం. శాంతి భద్రతల ఇరువర్గాల గ్రామ ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# ఇందల్వాయి మండలంలో సెన్సెస్ జనగణ సర్వేపై ఎమ్మార్వో బాలయ్య ఆకస్మికతనికి



**ఇంగల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 26** ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం మల్లాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న సెన్సెస్ జనసేన సర్వే పనులను ఎమ్మార్వో బాలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జరుగుతున్న సర్వే విధానాన్ని పరిశీలించిన ఆయన ఎనిమినేటర్లు ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలు నివాస పరిస్థితులు సామాజిక ఆర్థిక సమాచార వంటి దాటాను ఎలాంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని ఎమ్మార్వో బాలయ్య ఆదేశించారు. సర్వేలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా పనిచేయాలని ప్రభుత్వానికి అందించే సమాచారం ప్రజలకు ఉపయోగపడేలాగా ఉండాలని. ఈ సందర్భంగా గ్రామ ప్రజలుకూడా సహకరించాలని కోరుతూ. సరైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు తోడ్పడాలని ఎమ్మార్వో సూచించారు. అధికారులు ఎనిమినేటర్లు సమన్వాయంతో సమన్వాయంతో పనిచేసి సర్వే ను విజయవంతం చేయాలని ఆయన అన్నారు

# ఇందల్వాయి పెద్ద చెరువు శిఖం, భూములపై కబ్జాలపై అధికారుల హెచ్చరిక

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 26 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన పెద్ద చెరువు శిఖం భూములను కొంతమంది గ్రామస్తులు అక్రమంగా కబ్జా చేసినట్టు ఆరోపణలు వేలు వెళుతున్నాయి 2018 గల సర్వే నంబర్లు నమో వేద చెరువు శిఖరం లో సుమారు4.1936 ఎకరాల విస్తరణ కొందరు అక్రమించుకున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో గ్రామంలో నిర్వహించిన సమావేశంలో అధికారులు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. చెరువు షికాం భూములను ఖర్చచేసిన వారు ఎవరైనా చట్టపరమైన చర్యలకు గురి కావాల్సింది ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమంగా అక్క మించి భూములను ఉంటే తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని వారు కోరారు. లేనియెడల కఠినమైన చర్యలు తప్పవని ఎమ్మార్వో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బాలయ్య. వి డి సి చైర్మన్ మహేందర్. కాందార్ బాలగంగారం. బిజెపి నాయకులు గోపి. నారాయణ తదితరులు పాల్గొన్నారు ప్రజల ఆస్తులు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు గ్రామస్తులు కూడా చెరువు శిఖరం భూముల


## ఇందల్వాయి పెద్ద చెరువు శిఖం, భూములపై కబ్జాలపై అధికారుల హెచ్చరిక



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 26 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన పెద్ద చెరువు శిఖం భూములను కొంతమంది గ్రామస్తులు అక్రమంగా కబ్జా చేసినట్టు ఆరోపణలు వేలు వెళుతున్నాయి 2018 గల సర్వే నంబర్లు నమో వేద చెరువు శిఖరం లో సుమారు4.1936 ఎకరాల విస్తరణ కొందరు అక్రమించుకున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో గ్రామంలో నిర్వహించిన సమావేశంలో అధికారులు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. చెరువు షికాం భూములను ఖర్చుచేసిన వారు ఎవరైనా చట్టపరమైన చర్యలకు గురి కావాల్సింది ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమంగా అక్క మించి భూములను ఉంటే తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని వారు కోరారు. లేనియెడల కఠినమైన చర్యలు తప్పవని ఎమ్మార్వో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బాలయ్య. వి డి సి చైర్మన్ మహేందర్. కాందార్ బాలగంగారం. బిజెపి నాయకులు గోపి. నారాయణ తదితరులు పాల్గొన్నారు ప్రజల ఆస్తులు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు గ్రామస్తులు కూడా చెరువు శిఖరం భూముల

## వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:** మోస్రా గ్రామానికి చెందిన ఫిర్యాదిదారుడు పిట్ల మోహన్ తన కుమార్తె కర్రోళ్ళ లక్షిత ఏ కవిత (22 సంవత్సరాలు) గారిని సంవత్సరం క్రితం గోవింద్‌పల్లి గ్రామానికి చెందిన నెహ్రూ గారితో వివాహం జరిపించినారు.



వివాహం జరిగిన రెండు నెలల తరువాత నుండి భర్త నెహ్రూ, అతని తండ్రి పెద్ద రాజులు మరియు తల్లి సత్తెవ్వలు అదనపు కట్నంగా రూ. 2,00,000/- తీసుకురావాలని వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీలు జరిగినప్పటికీ, వారి ప్రవర్తనలో మార్పు రాలేదని తెలిపారు.
తేదీ 25.05.2026 సాయంత్రం సుమారు 6:00 గంటల సమయంలో మళ్లీ అదనపు కట్నం తీసుకురావాలని ఫిర్యాదురాలి కుమార్తెను వేధించినట్లు సమాచారం. ఈ వేధింపులను భరించలేక ఫిర్యాదురాలి కుమార్తె అనుమానాస్పద స్థితిలో మృతి చెందినది. తన కుమార్తె మరణంపై అనుమానం ఉన్నదని ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ గారు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజాంబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినారు.

## కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ..



**కోటగిరి, మే 26, ప్రజా జ్యోతి.**కోటగిరి మండలంలోని దేవునిగుట్ట తండా గ్రామంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటగిరి మండల కేంద్రంలోని దేవుని గుట్ట తండా ఏముల నవీన్ మాట్లాడుతూ కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతలో కిడ్రా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెరగడానికి క్రీడలు దోహదపడతాయని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం,సీతారాం నాయక్, ఏముల నవీన్, పత్తి సతీష్ కప్ప సాయిలు హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ సెంటర్ యజమానులతో సర్పంచ్ సమావేశం



**సిరికొండ( ప్రజా జ్యోతి ) మే 26** సిరికొండ గ్రామపంచాయతీ పరిధిలో చికెన్ సెంటర్ యజమానులతో గ్రామ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశంలో చికెన్ సెంటర్లో కోళ్ల వ్యర్ధ పదార్థాలను కోళ్ల బురు ను చెత్త వ్యర్థాలను ప్రధాన రహదారుల పక్కన దోండ్ల వాగు బ్రిడ్జి దగ్గర హుస్సేన్ నగర్ పోయే దారిలో చెత్తను పారి వేయకుండా ఊరికి దూరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆ చెత్తను పారివేయాలని చికెన్ సెంటర్ యాజమాన్యం అందరికీ చెప్పడం జరిగింది లేదంటే ఎవరైతే చెత్తను రోడ్డు పక్కన కల్వర్టుల వద్ద వేసిన వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బదనాపురం నరసయ్య, కనుగందుల మురళి, చిట్యాల రంజిత్, కారోబార్ ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలపై అవగాహన.



**కేసముద్రం,మే26 (ప్రజాజ్యోతి):**ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా, మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడి కేంద్రంలో కిశోర బాలికలకు, చిన్నారుల తల్లులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేయవద్దని, బాల్య వివాహాలు చేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే తమకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ గురించి సైతం వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఈ.రాజమణి,ఎస్. రమాదేవి, జె.లలిత, జె .పుష్పలీల, ఎస్.స్వర్ణలత, ఎస్.సుజాత, ఎన్.రేణుక తో పాటు తల్లులు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

## జన గణనను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి అడిషనల్ చార్జ్ ఆఫీసర్‌లి



**ప్రజా జ్యోతి బాల్కొండ మే 26** బాల్కొండ మండల కేంద్రంలోని జనగణన 2027 కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని అడిషనల్ చార్జ్ ఆఫీసర్ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని కెసిఆర్ కాలనీలో ఎన్యుమరేటర్ రాజ్ కుమార్ తో కలిసి,ఎన్టీఆర్ కాలనీ లో నాగుల రాజేందర్ గౌడ్ క,బస్సాపూర్లో రమాదేవి చే నిర్వహిస్తున్న జనగణను పరిశీలించారు.మే 11 నుంచి నిర్వహిస్తున్న ఇళ్ల గణను అత్యంత జాగ్రత్తతో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున ఉదయం వేళలో ప్రక్రియ నిర్వహించేలా కార్యచరణ రూపొందించుకోవాలన్నారు ఇళ్ల యాజమానులకు ముందుగా సమాచారం అందిస్తే వారు అందుబాటులో ఉంటారని, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్ సమన్వయంతో ప్రక్రియ నిర్వహించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు సమయ పాలన పాటించాలని, ఇళ్ల గణన కొరకు నియమించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ నిర్వహించాలన్నారు. ఇళ్ల గణనలో సందేహాల నివృత్తి కోసం వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక డిజిటల్ బోధన: డీఈఓ అశోక్

**?కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) - మే 26 :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు ఆధునిక డిజిటల్ విద్యకు వేదికలుగా మారుతున్నాయని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ తెలిపారు. కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్, కోనాపూర్, ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సంబంధించిన విద్యా కరపత్రాలను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఫ్లాట్ ప్యానెల్స్, ఖాన్ అకాడమీ పాఠ్యాంశాలు సరఫరా చేశామని, అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత ద్వారా బోధన జరుగుతోందని పేర్కొన్నారు.



?వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలల్లో విద్యార్థుల కోసం మరిన్ని వసతులు కల్పించనున్నట్లు డీఈఓ వెల్లడించారు. ఇందులో భాగంగా ఉదయం పూట అల్పాహారం అమలు చేస్తామని, యూనిఫామ్‌లు, నోట్‌బుక్స్‌తో కూడిన పూర్తి స్థాయి స్కూల్ కిట్‌ను ఉచితంగా అందజేస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న ఈ అత్యాధునిక సౌకర్యాలను ఉపాధ్యాయులు 'బడిబాట' కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ?ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 568 మార్కులతో మండలంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉప్లూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కత్రోజి రాజన్నను డీఈఓ అశోక్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్, తాళ్ళరాంపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాంపల్లి శ్రీనివాస్ మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రుద్రూర్,మే 26(ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామంలో చెరువు కట్ట వద్ద పనిచేస్తున్న వంద రోజుల ఉపాధి హామీ కూలీల కోసం మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లయన్ మచ్కూరి రమేష్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 116 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా కంటి చుక్కల మందులు అందజేశారు.కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న 12 మంది రోగులను శస్త్రచికిత్స నిమిత్తం బోధన్‌లోని లయన్స్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ అధ్యక్షులు లయన్ కె.వి. మోహన్ మాట్లాడుతూ మండుటెండల్లో పనిచేస్తున్న కూలీలకు వైద్య సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ సర్పంచ్ మచ్కూరి రమేష్‌తో పాటు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే అవసరమైన ప్రాంతాలకు వెంటనే వైద్య సిబ్బంది,ఆసుపత్రి బస్సును పంపించి సేవలు అందిస్తున్న లయన్స్ కంటి ఆసుపత్రి ఫౌండర్,మాజీ గవర్నర్ లయన్ బసవేశ్వర రావు ట్రస్ట్ సభ్యుల సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ శ్యాంసుందర్ పహాడే, సభ్యులు లయన్ పార్వతీ ప్రశాంత్,ఆసుపత్రి సిబ్బంది హన్మంత్ రావు,రఫీ,వైద్యులు డాక్టర్ కె. అజయ్,గ్రామ వార్డు సభ్యులు బేగరి గోపి,మంజుల, సావిత్రి,జెల్ల సాయిలు,గ్రామస్తులు నక్క గంగారాం, హన్మంతు,పోశెట్టి,లస్మయ్య, గజేందర్,విట్టల్,సునీత తదితరులు పాల్గొన్నారు.



## ఆశా దీపానికి అండగా సమ్మి గౌడ్, యాసాని బాలారెడ్డి

సేవా స్ఫూర్తికి సలాం.. స్వరూప కుటుంబానికి భరోసా ఇచ్చిన ఫౌండేషన్ అధినేత



**కేసముద్రం, మే 26(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న కోరుకొండపల్లి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త స్వరూపను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మి గౌడ్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఇటీవల శస్త్రచికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న స్వరూప ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్వరూప భర్త నాగెల్లి రాజయ్య, పిల్లలు వంశితేజ, ఇంద్రతేజ, కుటుంబ సభ్యులు నాగెల్లి జనార్దన్ -- రమలను కలిసి ఓదార్పు పలికిన సమ్మి గౌడ్, "కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అంటూ భరోసా ఇచ్చారు. ఆయన చూపిన మానవత్వానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ.. "గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎండనకా, వాననకా సేవలు అందించే ఆశా వర్కర్లు నిజమైన ఆరోగ్య యోధులు. ప్రతి ఇంటి ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులకు అంకితభావంతో సేవలందించే స్వరూపలాంటి కార్యకర్తలు సమాజానికి ఆదర్శం. ఆమె త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాను" అన్నారు.సామాజిక సేవలను తన బాధ్యతగా భావిస్తున్న సమ్మి గౌడ్ ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం చేయడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. అవసర సమయంలో ప్రజలకు తోడుగా నిలుస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు.ఆశ కార్యకర్త స్వరూప చేసిన సేవలను గ్రామస్తులు గుర్తు చేసుకుంటూ, ఆమె త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆమె పాత్ర చిరస్మరణీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

## డ్రైవర్ అశోక్‌ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

కేసముద్రం మండల బీజేపీ శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్

**కేసముద్రం, మే 26 (ప్రజాజ్యోతి):**జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ నేతల ధర్నా వద్ద "ముందు రైతుల నుంచి వడ్లు, మొక్కజొన్నలు కొనండి" అని సాదాసీదాగా తనకు తెలిసిన వ్యక్తులను అడిగినందుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించడాన్ని కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని కేసముద్రం మండల బీజేపీ శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్, ,మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరాచారి , మండల కోశాధికారి వేముల సతీష్ రెడ్డి లు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలకు కొట్టుకుపోతుంటే, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం రవాణాను వేగవంతం చేయాలని కోరడం ఏ రకంగా నేరమవుతుందని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి ఉండే కనీస వాక్ స్వాతంత్ర్యాన్ని కూడా కాలరాస్తూ, కాంగ్రెస్ పార్టీ ధర్నాను విమర్శించాడనే నెపంతో ఒక గరీబ్ కార్మికుడి పొట్ట కొట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.



ధర్మాపురి కాంగ్రెస్ నాయకుల కంప్లైంట్ ఆధారంగా జగిత్యాల ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఇంత వేగంగా రిమూవల్ లెటర్ జారీ చేయడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. రైతుల, కార్మికుల పక్షాన నిలబడేందుకు బీజేపీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.అన్యాయానికి గురైన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో కార్మికులు, రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఉప్పునూతల రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్, ,మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరాచారి , మండల కోశాధికారి వేముల సతీష్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటన లో హెచ్చరించారు.

## మహిళల ఆర్థిక సాధకారతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం..

మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత,వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమా




**కేసముద్రం, మే 26(ప్రజాజ్యోతి):**మహిళల ఆర్థిక సాధకారతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఎంపీడీవో కార్యాలయం నందు పట్టణ పేదరిక సంస్థ-మెప్మా ఆధ్వర్యంలో ఓంకారేశ్వర పట్టణ సమైక్య సర్వసభ సమావేశంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత,కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మా విభాగానికి సంబంధించిన ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారానికి పురపాలక సంస్థ ముందుంటుందని తెలిపారు.మహిళల ఆర్థిక సాధకారతే తెలంగాణ ప్రభుత్వప్రధానధ్యేయమని,స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలలు ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్రపోషిస్తున్నారని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలాపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు, సబ్సిడీలు,అందిస్తూ
వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నదని తెలిపారు.ప్రభుత్వ అమలు చేస్తున్న మహిళ సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనిమహిళలను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.శ్రీనివాసరావు,డిఎంసి విజయ,అధ్యక్షురాలు అనిత,కార్యదర్శి పూలమ్మ,కోశాధికారి శ్యామల,మున్సిపాలిటీ ఆర్పీలు,సమైక్య అధ్యక్షురాలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట మండలంలో కిషోర్ బాలికల "స్నేహ సంఘాల" సమ్మర్ క్యాంపులు

**బాలికల సాధికారత, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**
**ధైర్యంగా ముందుకు సాగి చదువుతో భవిష్యత్తు నిర్మించుకోవాలి**
**: ఎమ్మార్వో జానకి**



**కామారెడ్డి రూరల్, మే 26 (ప్రజా జ్యోతి):**රరాజంపేట మండలంలోని వివిధ గ్రామాలలో కిషోర్ బాలికల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "స్నేహ సంఘాల" సమ్మర్ క్యాంపులు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. బాలికల ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, మానసిక ధైర్యం మరియు విద్యా అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. 14 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలతో ఏర్పాటు చేసిన ఈ సంఘాల ద్వారా రక్తహీనత, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, యుక్తవయస్సులో వచ్చే శారీరక--మానసిక మార్పులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పై చదువులు, కెరీర్ అవకాశాలు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాల పెంపుపై ప్రత్యేక చర్చలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజంపేట మండల ఎమ్మార్వో జానకి మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని, విద్య ద్వారానే భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. లక్ష్యంతో చదువుకుని సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బాలికలకు సూచించారు.

ఈ క్రమంలో కొండాపూర్, ఆరుగొండ, ఎల్లారెడ్డిపల్లి మరియు రాజంపేట గ్రామాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు నిర్వహించగా బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారెడ్డి, సీసీలు సాయిబాబా, గంగ ప్రసాద్, సాయిలు, గ్రామ స్థాయి వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఘనంగా పీఏసీ సమావేశం








జిల్లా కాంగ్రెస్ కార్యవర్గానికి బాధ్యతల అప్పగింత

**కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీఏసీ సమావేశం, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యే యూసుఫ్ అలీ, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులకు ప్రమాణ స్వీకారం చేయించి అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. నాయకులు వారికి నియామక పత్రాలు అందజేసి పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత భేదాభిప్రాయాలకు అతీతంగా ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని, అవకాశం రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం పార్టీ బలోపేతానికి కీలకంగా పనిచేయాలని సూచించారు. గ్రామ, మండల, పట్టణ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగాలతో ఎదిగిన పార్టీ అని, కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఐరేనీ సందీప్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసిలాల్, పల్లె రమేష్ గౌడ్, రాజా గౌడ్, అంకం కృష్ణారావు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, సుతారి రమేష్, భీమ్ రెడ్డి, యాదవ్ రెడ్డి, అనంత రెడ్డి, తిరుమల్ గౌడ్, సీడీసీ చైర్మన్ ఇర్షాద్, పండ్ల రాజు, గంప ప్రసాద్, గోనె శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడిలో బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన సదస్సు

**బాల్య వివాహం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
**రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధింపు**
**బాలికల భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత : అధికారులు**
**చిన్న వయస్సులో వివాహాలతో ఆరోగ్య, సామాజిక సమస్యలు తీవ్రం**
**గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్**
**ఉప సర్పంచ్ సిద్ధం స్వామి**
**డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె సంతోష్**



**కామారెడ్డి రూరల్ మే 26 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి, తెలంగాణ ప్రభుత్వం మహిళా, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టం--2006పై ఇస్రోజీవాడి గ్రామంలో భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన నిబంధనలు, బాలికల ఆరోగ్య సమస్యలు, కుటుంబాలపై పడే ప్రభావం వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె. సంతోష్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు బాలల చేతుల్లో ఉందని, అలాంటి పిల్లల జీవితాలను బాల్య వివాహాల ద్వారా నాశనం చేయడం సమాజానికి తీరని నష్టమని అన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల ఆడపిల్లలకు, 21 సంవత్సరాల లోపు వయస్సు గల మగపిల్లలకు వివాహం జరిపించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాన్ని నిర్వహించినా, ప్రోత్సహించినా, సహకరించినా లేదా పరోక్షంగా మద్దతు ఇచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం--2006 ప్రకారం అలాంటి వారిపై రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ.1 లక్ష వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని తెలిపారు. సమాజంలో ఇంకా కొంతమంది సంప్రదాయాల పేరుతో చిన్న వయస్సులోనే వివాహాలు జరిపిస్తున్నారని, అలాంటి చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. బాల్య వివాహాల నియంత్రణ కోసం జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, సబ్ కలెక్టర్, సీడీపీఓ, మండల స్థాయిలో తహసీల్దార్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వీఏఓలు బాల్య వివాహాల నిరోధక అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వివరించారు. చిన్న వయస్సులో వివాహం జరగడం వల్ల బాలికలు విద్యకు దూరమవుతున్నారని, వారి భవిష్యత్తు చీకటిలో పడిపోతుందని అన్నారు. చిన్న వయస్సులోనే గర్భం దాల్చడం వల్ల తల్లి, బిడ్డల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. రక్తహీనత, పోషకాహార లోపం, శిశు మరణాలు, ప్రసవ సమస్యలు, బలహీనత వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. 13 నుంచి 18 సంవత్సరాల మధ్య వివాహం చేసుకున్న బాలికలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, కుటుంబ బాధ్యతలు మోయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాల్య వివాహాల కారణంగా కుటుంబ కలహాలు, విడాకుల అవకాశాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. చిన్న వయస్సులో తల్లులవుతున్న బాలికల్లో అనేక మంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, దీనివల్ల శిశువుల ఎదుగుదలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. గర్భం దాల్చిన మహిళల్లో గణనీయమైన శాతం మంది 18 ఏళ్లలోపు బాలికలేనని, ఇది సమాజానికి ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలపై చైతన్యం పెంపొందించాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ, బాలికల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని, తల్లిదండ్రులు చిన్న వయస్సులో వివాహాలు జరపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, జీపీఓ రవి, మహిళా సంఘ సభ్యులు, యువత, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువులు కబ్జాకు గురి చేస్తే చర్యలు తప్పవు:

ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో నల్ల మట్టి తవ్వకాల పేరుతో శిఖం భూములు కబ్జా చేస్తే చర్యలు చట్టానికి లోబడి పనిచేయాలని హితవు ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పనని హెచ్చరిక అక్రమ తవ్వకాల పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో నల్ల మట్టి తవ్వకాల పేరిట చెరువు శిఖం భూముల కబ్జాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నల్ల మట్టి తరలింపు పేరుతో కొంతమంది దానిని దుర్వినియోగం చేస్తూ.. నల్లమట్టి తవ్వకాలు జరిపి చెరువు శిఖం భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి వారి సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ తదితర శాఖల అధికారుల నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేయబడతాయన్నారు. ఎవరు కూడా చట్టాన్ని ఉల్లంఘించి పనులు చేయవద్దని అలా చేస్తే చట్టపరమైన చిక్కులు ఎదుర్కోక తప్పదని సూచించారు. ఈ మేరకు సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్, మైనింగ్, పోలీసు, శాఖల అధికారులకు నిరంతర పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. సహజవనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## ఇందిరా గాంధీ పథకం బిఓఏ లకు కనీస వేతన ఇవ్వాలని నేరావధిక సమ్మె నిర్వహిస్తున్నారు.



**కోటగిరి, మే 26, ప్రజా జ్యోతి.**కోటగిరి మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ పథకం సిబ్బంది గ్రామీణ స్థాయిలో పనిచేసే వివో ఏ లకు కనీస వేతనం ఇవ్వాలని చేస్తూ వారి డిమాండ్లను తెలియజేస్తూ తాసిల్దార్ కార్యాలయం మొదట ధర్నా నిర్వహిస్తున్నారు. వారి డిమాండ్లు

1..వివో ఏ లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి,
2.. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింప చేయాలి ,
3..అర్హులైన వివో ఏళ్లకు సీసీలుగా పదోన్నతి కల్పించాలి,
4.. వివో ఏ లకు సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షల వరకు కల్పించాలి,
5. ట్యాబ్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలి,
6. 58 జీవోను సవరించాలి, ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి నెరవేర్చేంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల వివో ఏ సంఘం అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షుడు శోభ, కార్యదర్శి రాజు, కోశాధికారి రమేష్, సహాయ కార్యదర్శి శిరీష, వివిధ గ్రామాల ఐకెపి గ్రామ సంఘం సహాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణపై అవగాహన



**నాగిరెడ్డిపేట్,మే26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాల్య వివాహ నిరోధక చట్టం,పిల్లల భవిష్యత్ కార్యాచరణ గురించి తల్లులకు,ప్రజలకు వివరించారు.చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల ఆరోగ్యం,విద్య,భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.అలాగే చదువుతో కలిగే ప్రయోజనాలు,బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరాన్ని వివరించారు.ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్టు సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా షీటీం హెల్ప్‌లైన్ నంబర్ 8712682131 మరియు చైల్డ్ లైన్ 1098 నంబర్లను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయరాజ్.అంగన్వాడి సమన్వయకర్త వజ్రవ్వ,ఆశ వర్కర్ సావిత్రి,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులకు తెలిపారు.మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో సమావేశం నిర్వహించారు .
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. పతాకావిష్కరణ, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజాప్రతినిధుల సందేశాలు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించేల కార్యక్రమాలను రూపొందించాలన్నారు. స్టేజీ, మైక్ , సౌండ్,త్రాగునీరు,విద్యుత్,పార్కింగ్ లను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదుగుతోందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులను కోరారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ విక్టర్ , ఏ సి ఎల్ బి, ఎన్ వి .గిరి తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ నేపథ్యంలో జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**ఎస్పీ యం.రాజేష్ చంద్ర వీడియో కాన్ఫరెన్స్**

**పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా -- జిల్లా పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం**

**ఈద్గాలు, మసీదులు, సున్నిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు**



**కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)** రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం జిల్లాలోని పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఎస్ఐలు మరియు జిల్లాలోని ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బక్రీద్ పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, పరస్పర సహకారంతో మరియు మత సామరస్యంతో జరుపుకునేలా పోలీస్ శాఖ పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రధాన ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ముఖ్య రహదారులు, మార్కెట్ ప్రాంతాలు మరియు జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పండుగ రోజున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ముఖ్యంగా రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈద్గాల వద్ద పటిష్టమైన పార్కింగ్ ఏర్పాట్లు, అవసరమైన చోట్ల ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని మరియు అంబులెన్స్, ఫైర్ వంటి అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక అత్యవసర మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు లేదా సమాజంలో అలజడి సృష్టించే వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. సోషల్ మీడియా వేదికలపై నిరంతర నిఘా ఉంచాలని, ఎక్కడైనా అనుమానాస్పద సమాచారం లేదా ప్రచారం కనిపిస్తే ప్రజలు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మత విద్వేషాలు, రెచ్చగొట్టే పోస్టులు షేర్ చేసినా లేదా అనుమతించినా గ్రూప్ అడ్మిన్లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక నిఘా విభాగాలు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. జిల్లా సరిహద్దుల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన తనిఖీ చెక్ పోస్టులు వద్ద 24/7 గంటల పాటు సిబ్బంది నిరంతరాయంగా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు మునిసిపల్ మరియు రెవెన్యూ అధికారులతో పూర్తి సమన్వయం పాటిస్తూ గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జిల్లా వ్యాప్తంగా బక్రీద్ పండుగను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.

## గూడెం గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన సదస్సు

బాల్య వివాహం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు
రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా
బాలికల భవిష్యత్తును
కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత : అధికారులు






**కామారెడ్డి రూరల్, మే 26 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మహిళా, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై భారీ స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు, బాలికల ఆరోగ్య సమస్యలు, విద్యా భవిష్యత్తుపై పడే ప్రభావం వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించగా, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజానికి పెద్ద శాపమని, చిన్నారుల జీవితాలను చీకటిలోకి నెట్టే దారుణమైన సామాజిక సమస్య అని పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరిపించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాన్ని నిర్వహించినా, ప్రోత్సహించినా, సహకరించినా లేదా పరోక్షంగా మద్దతు ఇచ్చినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం--2006 ప్రకారం అలాంటి వారిపై రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ.1 లక్ష వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందన్నారు. సమాజంలో ఇంకా కొంతమంది సంప్రదాయాల పేరుతో చిన్న వయస్సులోనే వివాహాలు జరిపిస్తున్నారని, అలాంటి పరిస్థితులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించిందని వివరించారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, సీడీపీఓ, తహసీల్దార్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఏఓలు బాల్య వివాహాల నిరోధక అధికారులుగా పనిచేస్తున్నారని తెలిపారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికలు విద్యకు దూరమవుతున్నారని, వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని అన్నారు. బాలికలు చిన్న వయస్సులోనే గర్భం దాల్చడం వల్ల తల్లి, శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, రక్తహీనత, పోషకాహార లోపం, ప్రసవ సమస్యలు, శిశు మరణాలు వంటి సమస్యలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు.

13 నుంచి 18 సంవత్సరాల మధ్య వివాహం చేసుకున్న బాలికలు మానసిక ఒత్తిడికి గురవుతూ కుటుంబ బాధ్యతలను మోయలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా కుటుంబ కలహాలు, విడాకుల అవకాశాలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. చిన్న వయస్సులో తల్లులవుతున్న బాలికల్లో అనేక ఆరోగ్య సమస్యలు కనిపిస్తున్నాయని, ఇది సమాజ భవిష్యత్తుకు కూడా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలపై చైతన్యం పెంపొందించాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని, తల్లిదండ్రులు చిన్న వయస్సులో వివాహాలు జరపకూడదని సూచించారు. దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చట్టాలను ఉల్లంఘించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, జీపీఓ, మహిళా సంఘ సభ్యులు, యువత, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధారికి రూ.3.50 కోట్ల స్టేడియం



ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి ఫలితం

**గాంధారి, మే 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలానికి రూ.3.50 కోట్ల వ్యయంతో మినీ స్టేడియం మంజూరైంది. ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరుకావడంతో మండల ప్రజలు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా స్టేడియం కోసం ఎదురుచూస్తున్న యువత కల నెరవేరిందని స్థానికులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు మెరుగైన క్రీడా వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి చేస్తున్నారని నాయకులు తెలిపారు. స్టేడియం ఏర్పాటుతో యువ క్రీడాకారులకు శిక్షణతో పాటు పోటీల నిర్వహణకు అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గాంధారి అభివృద్ధిలో ఎమ్మెల్యే ముందుండి పనిచేస్తున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని ప్రజలు కొనియాడుతున్నారు. స్టేడియం మంజూరు గాంధారి అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## గోదావరి జిల్లాలకై అవగాహన సదస్సు



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 26** బీబీపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు గురించి జరిగే సమావేశంలో బిబిపేట పెద్ద చెరువుకు రావలసిన గోదావరి జిల్లాలో గురించి జల సాధన సమితి కన్వీనర్ ఎ. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఈనెల 31న జరిగే గోదావరి జలాలపై రౌండ్ టేబుల్ సమావేశం గురించి వివరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆనాటి సమైక్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలసాధన కోసం బీబీపేట నుండి ఉద్యమం చేయడం జరిగింది 2005 సంవత్సరంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నుండి కామారెడ్డికి గోదావరి జలాలు కేటాయిస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. గోదావరి జలాల వచ్చిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో కొత్తగా తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం కూడా మన నిధులు మనకు మన జలాలు మనకు అని ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల బదులు కాలేశ్వరం ప్రాజెక్టు నుండి 22 ప్యాకేజీ కింద కామారెడ్డికి గోదావరి జిల్లాలు అందిస్తామని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హామీ ఇచ్చినప్పటికీ ఈరోజు వరకు కూడా అట్టి హామీలు హామీలు గానే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి గోదావరి జలాల ఉద్యమం గురించి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ కు మరియు ప్రస్తుత శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి కి మరియు ప్రభుత్వ సలహా గారు షబ్బీర్ అలీ కి అవగాహన ఉన్నప్పటికీ ఎవరు స్పందించడం లేదని ఆయన తెలిపారు. మే 31న జరిగే గోదావరి జిల్లాల సాధనకై కామారెడ్డి లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో రైతులు, పెద్దలు, పుర ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారి కోరారు. ఇట్టి కార్యక్రమంలో జల సాధన సమితి కన్వీనర్ వెంకటరామిరెడ్డి, సర్పంచ్ ఉప్పల సాత్విక, ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, వివిధ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు



**కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా "బాల్య వివాహం -- బతుకు ఆగం" అనే నినాదంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని మత పెద్దలు, సంఘ పెద్దలు మరియు అన్ని లైన్ శాఖల అధికారులతో సమన్వయంతో బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించబడుతున్నాయి. బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, విద్యాపరమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాలికల విద్యాభివృద్ధి మరియు హక్కుల పరిరక్షణపై చర్చలు చేపడుతున్నారు.
అలాగే, కామారెడ్డి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజల సహకారంతో ముందడుగు వేస్తూ మొత్తం 42 గ్రామాలను "బాల్య వివాహ రహిత గ్రామాలు"గా ప్రకటించారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, గ్రామస్థులు, మహిళా సంఘాలు మరియు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

## జిల్లాలో ఒకే రోజు 43 మందికి కోర్టు శిక్షలు: 8 మందికి జైలు,

51,800/- జరిమానా విధింపు
ప్రమాదాలు విధి కాదు -- మన నిర్లక్ష్య ఫలితమే
జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,



**కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 43 మందికి న్యాయస్థానం జరిమానాలతో పాటు జైలు శిక్షలు విధించింది. ఇందులో ఐదుగురికి ఒక రోజు జైలు శిక్ష, ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష పడగా, అందరికీ కలిపి మొత్తం రూ.51,800 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. "ప్రమాదాలు విధి కాదు -- మన నిర్లక్ష్య ఫలితమే" అని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల ఆ కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. "ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు" అనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం మత్తులో స్టీరింగ్ పట్టడం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని, క్షణికానందం కోసం చేసే తప్పు కుటుంబాలను చీకటిలోకి నెడుతుందని హెచ్చరించారు. మీ కుటుంబ క్షేమం కోసమైనా మద్యం సేవించి వాహనం నడపవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు.


## బాల్య వివాహాలపై అవగాహన



**రామారెడ్డి మే 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం రంగంపేట్ విలేజ్ చైల్డ్ మ్యారేజ్ నిషేధిత గ్రామంగా అవగాహన కార్యక్రమం నిర్వర్తించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులు గ్రామ సర్పంచ్ షేక్ సలెహ సుల్తానా ఫైజోద్దీన్ నిర్వర్తించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్రవంతి,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ స్వరూప,చిల్ట్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ రవీందర్, డీసీపీయు సోషల్ వర్కర్ వీణ,విలేజ్ అంగన్వాడి టీచర్, వర్డ్ మెంబెర్స్,గ్రామ పంచయతీ కరోబర్, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జీలుగ విత్తనాల పంపిణీ

ఏవో భాను శ్రీ




**రామారెడ్డి మే 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అనుబంధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీ బ్రాంచ్ రామారెడ్డి, పోసానిపేట్ బ్రాంచ్ లో జీలుగా విత్తనాల బుధవారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.రామారెడ్డి మండల రైతులు ఉదయం. 8.30 గంటలకు జీలుగా విత్తనాలు పంపిణీ చేయబడును కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పట్ట పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని రాగలరు. 30 కిలోల బ్యాగు ధర 2453/- రైతు వేదిక ప్రాంగణంలో వ్యవసాయ శాఖ వారు ఇచ్చే పర్మిట్ తీసుకొని సేల్స్ పాయింట్ వద్ద డబ్బులు చెల్లించి జీలుగు విత్తనాల బ్యాగులు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పోసానిపేట్ గ్రామ పరిధిలో రైతులు రైతు వేదిక ప్రాంగణంలో ఏఈఓ పర్మిట్ తీసుకొని సొసైటీ వారి సేల్ పాయింట్ లో జీలుగా విత్తనాలు తీసుకోగలరు. పోసానిపెట్ లో కింద తెలిపిన గ్రామాలు పోసానిపెట్, మోషంపూర్ రంగంపేట,ఉప్పల్వాయి గిద్ద,రాధాయిపల్లి, గోకుల్ తండా, మిగతా గ్రామాల రైతులు రామారెడ్డి లో తీసుకోగలరు. అని ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్, కోపరేటివ్ సీఈవో రాజలింగం,బుస నవీన్ తెలపడం జరిగింది.

# ఇస్రోజీవాడిలో గ్రామీణ ఉపాధి హామీ పనుల ప్రారంభం

**కూలీల సంక్షేమం, గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**ఉపాధి హామీ పనులతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి**


**కామారెడ్డి రూరల్ మే 26 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఈ రోజు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులను ఘనంగా ప్రారంభించారు. గ్రామాభివృద్ధి, కూలీలకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామ మౌలిక వసతులు మెరుగుపడతాయని ప్రజాప్రతినిధులు తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటిస్తూ గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే ఉపాధి పనుల ద్వారా చెరువుల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు మరియు ఇతర మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పనులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన, ఫీల్డ్ అసిస్టెంట్ కొప్పుల రాకేష్, దుబ్బాక సంతోష్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే శ్యామల బాబు, అనిల్ రెడ్డి, మశ్ళీ గంగయ్య, కదరీ మల్లేష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ఉపాధి పనుల ప్రారంభంతో కూలీలలో ఆనందం వ్యక్తమైంది.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**నాగిరెడ్డిపేట్,మే26( ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును,కూలీల హాజరును వివరాలను అడిగి తెలుసుకున్నారు. ?ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని, ఉష్ణోగ్రతలు సైతం రికార్డు స్థాయిలో 47 డిగ్రీలకు చేరుకుంటున్న తరుణంలో కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పనులకు వచ్చే కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## నవోదయలో సీటు సాధించిన వాడి విద్యార్థి..



**నాగిరెడ్డిపేట్, మే26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని వాడి గ్రామానికి చెందిన గుర్రాల రేయాన్ష్ అనే విద్యార్థి జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికవ్వడంతో పాటు ఆరవ తరగతి ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. వేల మంది పోటీపడ్డ పరీక్షలో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. నవోదయ సీటు సాధించిన రేయాన్ష్ ను పలువురు ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు,గ్రామస్థులు అభినందించారు.

## కోకాపేట కొత్త చెరువులో ఆక్రమణల తొలగింపు

**22 ఎకరాల మేర కబ్జాలను తొలగించిన హైడ్రా**

**ఖైతలాపూర్లోని రహదారి ఆక్రమణల తొలగింపు**

**హైదరాబాద్ :** హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. చెరువుల ఆక్రమణలపై కన్నెర్రజేసిన హైడ్రా, రహదారిని ఆక్రమించి నిర్మించిన షెడ్డులను తొలగించింది. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట విలేజ్లోని కొత్త చెరువు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఎఫ్టీఎల్ పరిధిలో దాదాపు 1.20 ఎకరాల వరకూ ఆక్రమించి గోల్డ్ ఫిష్ విల్లాస్ కోసం ప్లే ఏరియాలు, పార్కుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. × చెరువులో మరో 20 ఎకరాల మేర పలు నిర్మాణ సంస్థల ఆక్రమణలు జరిగాయి. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు కబ్జా చేసారు. × హైడ్రాకు స్థానికుల నుంచి పెద్దయెత్తున ఫిర్యాదులు. చెరువును కాపాడాలంటూ వినతులు అందాయి. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా పరిశీలిం చింది. కోకాపేట కొత్త చెరువు ఎఫ్టీఎల్ పరిధి మొత్తం 72 ఎకరాలు కాగా.. ఇందులో 22 ఎకరాల వరకూ ఆక్రమణలు జరిగినట్టు గుర్తించింది. ఆక్రమణలను నిర్ధారిం చుకున్నాక మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా, చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్లతో పాటు.. రేకులతో ఏర్పాటు చేసిన ప్రహరీలను తొలగించింది.

## ముందు వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఆర్టీసీ డ్రైవర్ పై వేటు

**జగిత్యాల :** వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఒక ఆర్టీసీ డ్రైవర్ పై వేటు పడింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల గురించి జగిత్యాలలో మంత్రి అడ్లురి లక్ష్మణ్, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు. నిరసన తెలుపుతుంటే ముందు వడ్లు కొనండని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన బస్ డ్రైవర్ పై వేటు వేసి డ్యూటీకి రావద్దని రిమూవల్ లెటర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఇచ్చారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల గురించి మాత్రమే మాట్లాడానని డ్రైవర్ అశోక్ అంటున్నాడు. ఆర్ఎం నుంచి రిమూవల్ లెటర్ వచ్చిందని, డ్యూటీకి రావద్దని సూచించినట్లు వెల్లడించాడు.

## ఆర్టీసీ ఆర్ ఎం పై ఎమ్మెల్యే గంగుల మండిపాటు

**కరీంనగర్ :** కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆర్టీసీ ఆర్ ఎం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆర్టీసీ డ్రైవర్ ను సస్పెండ్ చేసిన విషయం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ధాన్యం కొనుగోలు చేయాలని అన్న డ్రైవర్ ను సస్పెండ్ చేయడం ఏంటి? డ్రైవర్ ఓ పార్టీ కి సంబంధించిన వ్యక్తి కాదని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందా

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ వారికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రయత్నించినప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగూడెంలో మహాధర్నా నిర్వహించి అడ్డుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కార్యవర్గ సమావేశం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం జరిగింది. సంఘం గౌరవాధ్యక్షులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సమావేశానికి మిరియాల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బొగ్గు గనుల శాఖ పార్లమెంటరీ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఉన్న తాను సింగరేణి సంస్థను కాపాడేందుకు పోరాడుతానన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తీవ్ర నష్టాల్లో ఉన్న ఈ సంస్థను బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లాభాల బాట పట్టించారని వివరించారు.

## ప్రతి శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో మేకల సంత...



**ప్రజా జ్యోతి.బోధన్ మే 26..** బోధన్ డివిజన్ ఎడపల్లి మండల కేంద్రంలో మేకల సంత నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మేకల సంత జూన్ 5 న ప్రారంభమవుతుందని తదుపరి ప్రతి శుక్రవారం ఈ మేకల సంత నిర్వహిస్తామని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కందగట్ల రాం చందర్ పేర్కొన్నారు. మేకల సంత నిర్వహణ కోసం అనుమతి ఇచ్చిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్,స్థానిక శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి,డివిజనల్ పంచాయతీ అధికారి,మండల అభివృద్ధి అధికారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ముందస్తు నోటీస్ లేకుండా వ్యాపార సముదాయాల షెడ్ల తొలగింపు






**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) మే. 26.** ఇందల్వాయి కమాన్ వద్ద స్వల్ప ఉద్రిక్తత. అడ్డు వచ్చిన వారిని తోసివేసిన సిబ్బంది. పాలు ఊరికి గాయాలు. పోలీసుల సాయంతో రెచ్చిపోయిన టోల్ ప్లాజా సిబ్బంది. . ఇందల్వాయి మండల పరిధిలోని గల టోల్ ప్లాజా సమీపంలో దుకాణ సముదాయాలను మంగళవారం పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమంగా తొలగించారు ముందస్తు నోటీసు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా దుకాణ సముదాల ముందు ఉన్న షెడ్లను అక్రమంగా తొలగించారు. ఈ ఘటనలో కొందరికి స్వల్ప గాయాలు స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. టోల్ ప్లాజా యజమాన్యం తీసుకున్న ఆటతో నిర్ణయం తో స్థానిక వ్యాపారస్తులు తీవ్ర దిగ్భ్రంతానికి ఆందోళనకు నిబంధనలు విరుద్ధంగా చర్యలు బాధ్యత వ్యాపారస్తులు తీవ్ర ఆందోళన గురి అయ్యామని స్థానిక విలేకరులతో తెలిపారు. తాము కాయ కష్టం చేసి పైసా పైసా కూడా కొట్టుకొని చిన్న షెడ్లను నిర్మించుకుంటే ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తమ సముదాయాలను తొలగించడం ఎంతవరకు సమంజసం అని టోల్ ప్లాజాఅధికారుల తీరును స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. టోల్ ప్లాజా సిబ్బంది దురుసుగా ప్రవర్తించడంలో కొందరికి స్వల్ప గాయాలతో పాటు రక్తాలు కారణంతో పోలీసులు కన్నెత్తి చూడకపోవడం ఎంతవరకు సమంజసమని వ్యాపారులు మొరపెట్టుకున్నారుపెట్టుకున్నారు. కనీసం వ్యాపారస్తులతో నోటిస్ ఇస్తే తమే సహకరించే వాళ్ళమని వారు విలేకరుల ముందు మోపయ్యారు ఇప్పటికైనా టోల్ ప్లాజాఅధికారులు తమ తీరును మార్చుకోకపోతే తీవ్రంగా ప్రతిఘటన ఇస్తామని వారు హెచ్చరించారు..... బాధితులకు అండగా ఉంటాం. దీ.తీ.ం. రాష్ట్ర నాయకులు పాశం కుమార్. టోల్ ప్లాజా యజమానం చేస్తున్న అరచకాలను తాము చూస్తూ ఊరుకోమని మంగళవారం జరిగిన ఘటన తమకు బాధేస్తుందని టోల్ ప్లాజా అధికారుల తీరును పై కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. టోల్ ప్లాజా అధికారులు నిబంధన ప్రకారం ఏ ఒక్క సౌకర్యం కల్పించకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు. సర్వీస్ రోడ్డు లేక అనేకమంది యాక్సిడెంట్లో చనిపోతున్నారని. ప్రజలకు సౌకర్యం అర్థం బాత్రూంలో కూడా నిర్మించలేని స్థితిలో ఉన్నారని. స్థానికంగా ఉన్న వాహనదారులకు ఫ్రీ పాసులు ఇవ్వకపోవడం పై ఎంతవరకు సమాజం అని ఆయన వారు తీరును ఎండగట్టారు టోల్ ప్లాజా ఏర్పడి 15 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ఏ ఒక్క సౌకర్యం కల్పించ కల్పించకపోవడం ఎంతవరకు సమాజం అని ఆయన అన్నారు టోల్ ప్లాజా లో ఇప్పటివరకు ఉద్యోగులంతా ఆంధ్రవారే ఉన్నారని వారి పెత్తనమే చలాయిస్తున్నారని ఆయన ప్లాజా యజమాన్యం తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వారు తీరు మార్చుకోకపోతే చుట్టుపక్కల గ్రామాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఆయనతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## జిల్లా మాజీ సైనికుల వెల్ఫేర్ తరఫున సన్మానం



**రామారెడ్డి మే 26 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్‌లోని డిపార్ట్మెంట్ ఆఫ్ సైనిక్ వెల్ఫేర్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ కార్యాలయంలో డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు మరియు వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనిష్ నోరి లను కామారెడ్డి జిల్లా మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున సన్మానించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఎంపానెల్‌మెంట్ ఈ సి హెచ్ ఎస్ మరియు 25 ఎకరాల భూమి సంబంధిత ముఖ్య అంశాలపై చర్చించి, అధికారులకు లేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాపిరెడ్డి, క్యాషియర్ దండబోయిన నరేంద్ర,సలహాదారులు డాక్టర్ భూపాల్ రెడ్డి,తుల రాములు,బల్ల రాజేశం, ఆర్ స్వామి,వడ్ల రవికుమార్, డి.శ్రీధర్, పుట్ల సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

## స్వామి ఆలయంలో సింధూర పూజలు





**రామారెడ్డి మే 26(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి సింధూర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ముగ్గురు చెల్లించుకున్నారు. తదుపరి భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ, సహాయకులు నాగరాజు, భరత్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్



**నాగిరెడ్డిపేట్,మే26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మంజీరా వాగు పరివాహక ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను మంగళవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మండలంలోని ఛీనూర్ గ్రామశివారులో మూడు ప్రదేశాల్లో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉందనే విశ్వసనీయ సమాచారం మేరకు ఆర్ఐ మహేష్ చంద్ర,స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తో కలిసి తనిఖీలు నిర్వహించగా ఎలాంటి అనుమతులు లేకుండా మూడు ఇసుక డంపులను ఉండడంతో వాటిని సీజ్ చేసినట్టు ఆర్ఐ మహేష్ చంద్ర తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గా అంకన్న గారి నాగరాజ్ గౌడ్ ఎంపిక



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 26** కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యేలు మదన్ మోహన్ , జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతరావు గార్ల నేతృత్వంలో డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా అంకన్న గారి నాగరాజు గౌడ్ నియామక పత్రం అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా అంకన్న గారి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు చేరవేసి ప్రజలను నమ్మకం కలిగించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడతారని ఆయన తెలియజేశారు. మరియు నన్ను నియమించేందుకు కృషి చేసిన పెద్దలకు, యువ నాయకులు ఇలియాస్ బాయ్, సీనియర్ కాంగ్రెస్ శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్

# నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

అక్రమ ఫైనాన్స్,వడ్డీ దందాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఏకకాలంలో ఆకస్మిక దాడులు

అధిక వడ్డీలతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు....

అనుమతులు లేకుండా ఫైనాన్స్,వడ్డీ వ్యాపారం చేస్తే కేసులు నమోదు...

06 కేసులు నమోదు, రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు 1,77,000 ,విలువ గల బంగారు,వెండి ఆభరణాలు స్వాధీనం

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రాజన్న సిరిసిల్ల :** జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39, 65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు,1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి



**రాజన్న సిరిసిల్ల :** మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# అరెస్ట్‌కు సిద్ధం... బెయిల్ అడగను



**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తాను చేసిన వ్యాఖ్యల వివాదంపై నమోదైన కేసుల విషయంలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, తాను అరెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని, ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించబోనని స్పష్టం చేశారు. "నాపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే నన్ను అరెస్ట్ చేస్తారని నాకు సమాచారం అందింది. నేను ఎక్కడికీ వెళ్లను, ఇంట్లోనే ఉంటాను, అరెస్ట్ చేసుకోండి. ఇప్పటివరకు నేను ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు, వేయను కూడా. కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ కూడా ఇంకా వేయలేదు. నేను అరెస్ట్‌కు సిద్ధం. చేసుకోండి" అని ఆయన సవాల్ విసిరారు.తన జీవితంలో అనేక అనుభవాలు ఉన్నాయని, జైలు జీవితం అనే అనుభవం మాత్రమే మిగిలి ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. "నాకు విద్యార్థి ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, చట్టసభలు, మీడియాలో పనిచేసిన అనుభవాలు ఉన్నాయి. జైలు జీవితం అనుభవం లేదు. ఒకవేళ అది కూడా వస్తే, నా ఆత్మకథ రాసుకోవడానికి అదొక పరిపూర్ణమైన అధ్యాయం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.కొన్ని రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. దీంతో జనసేన కార్యకర్తలు, నాయకులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫలితంగా ఆయనపై కేసులు నమోదయ్యాయి. అయితే, ఆ తర్వాత ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ కూడా, ఆయన వ్యాఖ్యల ఉపసంహరణను ఆమోదిస్తూ ఈ వివాదానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా తెలిపింది. అయినప్పటికీ, అరెస్ట్ ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయనంటే నాకు గౌరవంఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని (జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్ తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?" అని పవన్ మండిపడ్డారు.పార్టీలో నెలకొన్న అనైక్యత, అంతర్గత విభేదాలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. బయటి శత్రువు దాడి చేయాలంటే లోపలున్న వాడే తలుపు తీయాలని, జనసేనలో కూడా అదే జరుగుతోందని వాపోయారు. "తమిళనాడులో ఒక హీరోని అభిమానిస్తే, అతని కోసం అభిమానులంతా ఏకతాటిపై నిలబడి సీఎంను చేశారు. కానీ ఇక్కడ నా అభిమానులు కూడా పాలిటిక్స్ అనగానే కులాలుగా, పార్టీలుగా విడిపోతున్నారు. పార్టీలోని కొందరు నాయకులే టీవీ ఛానెళ్లకు లీకులు ఇస్తున్నారు. ఒక అడుగు ముందుకు వేద్దామంటే మనవాళ్లే రెండు అడుగులు వెనక్కి లాగుతున్నారు. ఈ పరిస్థితి మారాలి" అని ఆయన అన్నారు.గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. "నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను. అది సినిమా డైలాగ్ కాదు, నాలోని సగటు మనిషి ఆవేదన. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే, దాడి చేస్తే నవ్వుతూ భరించడానికి నేను సిద్ధంగా లేను. ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. ఇకపై పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అని గట్టిగా హెచ్చరించారు.

## నిరుపేద కుటుంబంలో సరస్వతీ నిలయం

సీతాయిపల్లి యువతి జ్యోతిశ్రీకి ఓయూ డాక్టరేట్



**గాంధారి మే 26(ప్రజాజ్యోతి )** పేదరికాన్ని జయించి ఉన్నత విద్యలో రాణించిన యువతి గ్రామానికి ఆదర్శంగా నిలిచింది. గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామానికి చెందిన రేపని జ్యోతిశ్రీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించారు.ఓయూ సోషల్‌వర్క్ విభాగం ప్రొఫెసర్లు డాక్టర్ పి.విష్ణుదేవ్, డాక్టర్ సి.గణేష్‌ల పర్యవేక్షణలో "ది ఫంక్షనింగ్ ఆఫ్ అంగన్‌వాడీ వర్కర్స్ ఇన్ ఐసీడీఎస్" అంశంపై ఆమె పరిశోధన పూర్తి చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరు, ఐసీడీఎస్ సేవలు, శిశు అభివృద్ధి, శిశు మరణాల నివారణ తదితర అంశాలపై సమర్పించిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది.జ్యోతిశ్రీ తల్లిదండ్రులు నర్సమ్మ, తిమ్మయ్య దంపతులు రోజువారీ కూలీ పనులు చేస్తూ పిల్లలను చదివించారు. ఆ కుటుంబంలోని ముగ్గురు సంతానం ఉన్నత చదువులు పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడటం విశేషం. దీంతో గ్రామస్తులు వారి ఇంటిని 'సరస్వతీ నిలయం'గా అభివర్ణిస్తున్నారు."మా తల్లిదండ్రుల కష్టమే మా విజయానికి కారణం" అని జ్యోతిశ్రీ పేర్కొన్నారు. ప్రస్తుతం జ్యోతి శ్రీ పి స్కూల్ గుట్ట గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తుంది.ఆమె సాధించిన విజయంపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## పంట పొలాల్లో అగ్ని ప్రమాదాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

వ్యవసాయ అవశేషాలను కాల్చడం వల్ల భారీ నష్టాలు సంభవించే అవకాశం

అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తప్పనిసరి

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,



**కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)** పంట కోతల అనంతరం పంట పొలాల్లో మిగిలిన వ్యవసాయ అవశేషాలు, గడ్డి మరియు ఇతర వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల భారీ అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పంట పొలాల్లో చిన్నగా ప్రారంభమైన అగ్ని అదుపుతప్పి సమీపంలోని ఇతర పంట పొలాలు, విద్యుత్ స్తంభాలు, చెట్లు, ఆస్తులకు వ్యాపించి భారీ నష్టాలకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా పొగ కారణంగా ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహనదారులకు దృశ్యమానత తగ్గి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉంటాయని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను ఉపయోగించాలని, అగ్ని ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. వ్యవసాయం రైతులకు జీవనాధారమని, చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టాలకు కారణం అవుతుందని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, పిలుపునిచ్చారు.

## కుక్కల దాడిలో పసి పాప



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 26** బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో మంగళవారం రోజన చాకలి రేవతి, రాజశేఖర్ గార్ల కూతురు సాన్వి 3సం. పాప పై కుక్కలు డాడీ చేయడం జరిగింది. ఇట్టి పాపను వైద్యం కోసం కామారెడ్డి కి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా బాధితురాలు తల్లిదండ్రులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న కుక్కలు ఇలా పిల్లలపై మరియు పెద్దలపై దాడి చేస్తున్నాయని కుక్కల నివారణ కొరకు అధికారులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది చొరవ తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇందల్వాయి లో వివో ఏల నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది

కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్






**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 26** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం వద్ద వివోఏలు చేపట్టిన నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివోఏలు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు విధులు నిర్వహణకు అవసరమైన నెట్ సౌకర్యాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. అదేవిధంగా 58 జీవోను వెంటనే రద్దు చేయాలని పనికి తగిన పారితోషకం ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉద్రిక్తవం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సరళ కవిత లావణ్య సువర్ణ కిషన్ రాధిక భాగ్య సప్న అజిత పాల్గొన్నారు



# అనన్యా పాండే డ్యాన్స్‌పై ట్రోలింగ్..

## కూతురుకి మద్దతుగా నిలిచిన చుంకీ పాండే!

బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే నటించిన తాజా చిత్రం 'చంద్ మేరా దిల్' లోని ఒక చిన్న డ్యాన్స్ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఆమె తీవ్ర స్థాయిలో ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో అనన్య చేసిన భరతనాట్యం స్టెప్పులపై క్లాసికల్ డ్యాన్సర్లు, నెటిజన్లతో పాటు కొందరు రాజకీయ నాయకులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శాస్త్రీయ నృత్యాన్ని ఆమె అవమానించిందంటూ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆమె తండ్రి, ప్రముఖ నటుడు చుంకీ పాండే తన కుమార్తెకు మద్దతుగా నిలుస్తూ ట్రోలర్లకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రజలు కనీసం ఆ డ్యాన్స్ వెనుక ఉన్న సందర్భాన్ని అర్థం చేసుకోకుండానే విమర్శలు గుప్పిస్తున్నారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ఎంతమాత్రం సాంప్రదాయ భరతనాట్యం కాదని, కేవలం కాలేజీ రోజుల్లో విద్యార్థులు సాంస్కృతిక వేడుకల్లో చేసే ఒక రకమైన ప్రయోగాత్మక ఫ్యూజన్ డ్యాన్స్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛమైన భరతనాట్యం నేర్చుకోవడానికి దాదాపు 20 ఏళ్ల కఠోర సాధన, క్రమశిక్షణ అవసరమని, అది ఎంతో సాంకేతికతతో కూడుకున్నదని చెబుతూ, ఈ సినిమాలో చూపించింది కేవలం సంప్రదాయ నృత్య మూలాలతో కూడిన భవిష్యత్ అడ్వాన్స్‌డ్ డ్యాన్స్ రూపాల కలయికే తప్ప శాస్త్రీయ ప్రదర్శన కాదని వివరించారు. కాబట్టి సినిమా చూడకుండా ఎవరూ తొందరపడి స్పందించవద్దని ఆయన కోరారు. మరోవైపు ఈ చిత్ర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ అనన్య ఆర్. కురుప్ కూడా నటి అనన్యా పాండేకు మద్దతుగా నిలిచారు. షూటింగ్ సెట్స్‌కు సంబంధించిన కొన్ని తెరవెనుక చిత్రాలను పంచుకుంటూ, తన కంఫర్ట్ జోన్ దాటి ఒక సరికొత్త శాస్త్రీయ నృత్య రూపాన్ని ప్రయత్నించడానికి చాలా ధైర్యం, అంకితభావం కావాలని ఆమె పేర్కొన్నారు. భరతనాట్యంలో పట్టు సాధించడానికి ఎన్నో ఏళ్లు పడుతుందని, కానీ అనన్య చాలా తక్కువ సమయంలోనే ఎంతో కష్టపడి తన నటనతో మెప్పించిందని ప్రశంసించారు.

# 'కాంతార' వివాదం: మైసూర్ చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న రణవీర్ సింగ్



బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ మంగళవారం ఉదయం కర్ణాటకలోని మైసూర్‌లో గల ప్రముఖ చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ముగింపు వేడుకల్లో రణవీర్ సింగ్, నటుడు రిషబ్ శెట్టి నటించిన 'కాంతార' చిత్రంలోని పవిత్రమైన భూతకోల నృత్యాన్ని అనుకరిస్తూ ప్రదర్శన ఇవ్వడం పెద్ద వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో దైవాన్ని ఉద్దేశించి చేసిన కొన్ని వ్యాఖ్యలు కన్నడిగుల, దైవ భక్తుల మతాచారాలను, సెంటిమెంట్లను గాయపరిచాయంటూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడమే కాకుండా, ఒక లాయర్ ఇచ్చిన ఫిర్యాదుతో రణవీర్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ (ఖీ×=) కూడా నమోదైంది. ఈ వివాదంపై రణవీర్ సింగ్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించి, తాను ఎవరి భావాలను దెబ్బతీయాలని అలా చేయలేదని, రిషబ్ శెట్టి నటనపై గౌరవంతోనే చేశానని చెబుతూ కోర్టుకు నిరభ్యంతర క్షమాపణలు సమర్పించారు. ఆయన క్షమాపణలను స్వీకరించిన హైకోర్టు, రణవీర్ సింగ్‌పై ఉన్న కేసును కొట్టివేస్తూ, ప్రాయశ్చిత్తంగా నాలుగు వారాల లోపు మైసూర్ చాముండేశ్వరి దేవిని దర్శించుకోవాలని ఆదేశించడంతో, ఆ గడువు ముగిసేలోపే ఆయన అత్యంత రహస్యంగా మైసూర్ చేరుకుని సాధారణ భక్తుడిలా మాస్క్ ధరించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో దాదాపు పది నిమిషాల పాటు గడిపిన రణవీర్ సింగ్‌ను ఆ తర్వాత పూజారులు గుర్తించి ప్రత్యేకంగా సత్కరించారు. అయితే ఈ ఆలయ దర్శనానికి సరిగ్గా ఒక్క రోజు ముందే రణవీర్ సింగ్‌కు చిత్ర పరిశ్రమ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో తెరకెక్కాల్సిన ప్రతిష్టాత్మక చిత్రం 'డాన్ 3' నుండి రణవీర్ సింగ్ అకస్మాత్తుగా తప్పుకోవడంతో నిర్మాతలకు దాదాపు 45 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందనే కారణంతో, 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్' ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే రణవీర్ సింగ్‌తో లైట్‌మెన్, కెమెరామెన్, స్పాట్ బాయ్స్ వంటి ఏ సినీ కార్మికుడూ సహకరించకూడదంటూ 'సహాయ నిరాకరణ' నోటీసులు జారీ చేస్తూ నిషేధం విధించింది. ఈ వివాదం సర్దుమణిగే వరకు రణవీర్‌తో ఎవరూ పనిచేయరని ఆ సంస్థ స్పష్టం చేసింది. ఇలా ఒకవైపు 'కాంతార' వివాదంలో కోర్టు ఆదేశాల మేరకు చాముండేశ్వరి దేవి ఆలయాన్ని సందర్శించడం, మరోవైపు 'డాన్ 3' వివాదం కారణంగా బాలీవుడ్ ఫిల్మ్ బాడీ నిషేధాజ్ఞలను ఎదుర్కోవడం ప్రస్తుతం సినిమా పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# సొంతూరు జాతరలో దేవిశ్రీ ప్రసాద్ మాస్ సందడి..



టాలీవుడ్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న 'రాక్‌స్టార్' దేవిశ్రీ ప్రసాద్ మరోసారి తన సొంత గ్రామంపై ఉన్న ప్రేమను చాటిచెప్పారు. సంగీతంతో కోట్లాది మంది అభిమానులను అలరిస్తున్న డీఎస్పీ, తన మూలాలను మాత్రం ఎప్పటికీ మర్చిపోనని మరోసారి నిరూపించారు. ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ తన సొంత ఊరు, అక్కడి సంప్రదాయాలు, గ్రామీణ సంస్కృతితో ఆయనకున్న అనుబంధం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమైంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాయవరం మండల పరిధిలో ఉన్న వెదురుపాక గ్రామం దేవిశ్రీ ప్రసాద్ కుటుంబానికి ప్రత్యేకమైన ప్రదేశం. ఆయన తండ్రి, దివంగత రచయిత సత్యమూర్తి స్వస్థలం కావడంతో ఈ గ్రామంతో డీఎస్పీకి చిన్ననాటి నుంచే ఆత్మీయ బంధం ఉంది. ఇటీవల వెదురుపాకలో ఘనంగా నిర్వహించిన పోలేరమ్మ అమ్మవారి జాతరలో దేవిశ్రీ ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. సెలబ్రిటీ హోదాను పక్కనపెట్టి గ్రామస్తులతో కలిసిమెలిసి జాతరలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం డీఎస్పీ స్థానిక గరగ నృత్య కళాకారులతో కలిసి ఉత్సాహంగా స్టెప్పులు వేయడం అక్కడి వారిని ఆనందంలో ముంచెత్తింది. జాతరలో గ్రామీణ వాతావరణంలో ఆయన చేసిన డ్యాన్స్, ప్రజలతో కలిసిపోయిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు కూడా "ఇదే అసలు డీఎస్పీ స్టైల్", "స్టార్ అయినా గ్రామాన్ని మర్చిపోలేదు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక దేవిశ్రీ ప్రసాద్ జాతరలో చేసిన సందడిని ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ఎల్లమ్మ టీమ్ ప్రత్యేకంగా ఉపయోగించుకుంది. జాతరలోని వీడియోలు, కోనసీమ ప్రకృతి అందాలు, పోలేరమ్మ ఆలయంలో డీఎస్పీ పూజలు, గ్రామీణ కళాకారులతో కలిసి చేసిన డ్యాన్స్ క్షణాలను సేకరించి ప్రత్యేక వీడియోగా రూపొందించింది. ఈ వీడియోకు "ఙూ్రా ాప్ర్రశీఙం ఎ్ట్రవ ాాజూఉతీఙ ాాట ఎఉఅం ఎఉశ్రీశ్రీఖ్రవ జీఫ్ట్రుతీఖు" అనే టైటిల్‌ను పెట్టి విడుదల చేశారు. ఇందులో గ్రామీణ సంస్కృతి, జాతర ఉత్సాహం, డీఎస్పీ మాస్ ఎనర్జీ అన్నీ కలగలిపి చూపించారు. ముఖ్యంగా 'ఎల్లమ్మ' సినిమా గ్లింప్స్‌లో వినిపించిన జానపద బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో ఈ వీడియోను ఎడిట్ చేయడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ఎల్లమ్మ సినిమాకి డీఎస్పీ కేవలం హీరోగానే కాకుండా సంగీత దర్శకుడిగానూ తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో, ఎల్లమ్మ అమ్మవారి ఆరాధన చుట్టూ తిరిగే కథతో రూపొందుతున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.



# ఇండస్ట్రీలో నాకు ఇష్టమైన హీరోయిన్ ఆమెనే.. కలిసి కెరీర్ స్టార్ట్ చేశాం..

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు హీరోగా దూసుపోయిన నటుడు సుమన్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశారు. కానీ ఆ తర్వాత నెమ్మదిగా గ్రాఫ్ తగ్గిపోయింది. ఆ తర్వాత కంటెంట్ ప్రాధాన్యతను బట్టి సహాయ నటుడిగా కనిపించి మెప్పించారు. బుల్లితెరపై పలు సీరియల్స్, వెండితెరపై వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన సినీ ప్రయాణం, ప్రాజెక్టులు, తన అభిమాన సహనటి గురించి చెప్పుకొచ్చారు. మంగళూరులో పుట్టి, చెన్నైలో విద్యనభ్యసించి, కోలీవుడ్‌లో అడుగుపెట్టి, టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. "కౌబాయ్", "లవ్ బాయ్" , మార్షల్ ఆర్ట్స్‌తో "కరాటే బాయ్" వంటి విభిన్నమైన పాత్రలను పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. నిజాయితీ గల పోలీస్ అధికారిగా, వ్యవస్థ మీద పోరాటం చేసే నాయకుడిగా, అమాయకమైన బావమరిదిగా, అలాగే అన్నమయ్యను ఆశీర్వదించిన వెంకటేశ్వర స్వామిగా పలు మరపురాని పాత్రలతో సుమన్ అలరించారు.

ప్రస్తుతం సుమన్ తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో చురుకుగా నటిస్తున్నారు. ఇటీవల ఒరియా చిత్రాల్లో కూడా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఒక ఒరియా చిత్రంలో తెలుగు , ఒరియా వెర్షన్లకు ఒకే పాత్రను పోషించే అవకాశం లభించిందని తెలిపారు. వివిధ భాషల్లో సంభాషణలను సులభంగా అర్థం చేసుకోవడానికి, వాటిని ఇంగ్లీష్ లో వ్రాసుకుంటానని ఆయన వెల్లడించారు. ముగ్గురు అందమైన నటీమణులలో తన బెస్ట్ కోస్టార్ ఎవరని అడిగినప్పుడు, సుమన్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తాను విజయశాంతితో, భానుప్రియతో ఎక్కువగా నటించినట్లు పేర్కొన్నారు. అయితే, తన అభిమాన సహనటి విజయశాంతి అని స్పష్టం చేశారు. వారిద్దరి మధ్య ఉన్న అద్భుతమైన కెమిస్ట్రీ, ఇద్దరూ తమ కెరీర్‌ను దాదాపు ఒకే సమయంలో ప్రారంభించడం,, "నేటి భారతం" చిత్రం ద్వారా స్టార్‌డమ్ సాధించడం వంటి కారణాలను సుమన్ ప్రస్తావించారు. వారి జోడీ విజయం వెనుక వారి నటన కీలకమని ఆయన అన్నారు. తనకు ఇష్టమైన పాటల గురించి మాట్లాడుతూ, "బావ బావమరిది" చిత్రం నుండి గజ్జగల్లు మన్నది, "20వ శతాబ్దం" చిత్రం నుండి అమ్మని మించిన దైవం ఉన్నదా, తన మొదటి చిత్రం "తరంగిణి" నుండి తరంగిణి ఓ తరంగిణి వంటి పాటలను తనకు ఇష్టమైన పాటలు అని అన్నారు పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967